బీఆర్ఎస్ బలమైన నేతను కోల్పోయింది

- ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్యే చల్లా

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ

ఉండవెల్లి, మే 31 : మండలంలోని బొంకూరు ఎంపీటీసీ విజయమ్మ భర్త గోపాల్‌రెడ్డి గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్రహం వివిధ పార్టీల నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఒక బలమైన నాయకున్ని కోల్పోయిందన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల గెలుపుకోసం నియోజక వర్గంలో విస్తృతంగా ప ర్యటించి నాయకులను, కార్యకర్తలను సమన్వయ పరుస్తు పార్టీ కోసం పనిచేశారని గుర్తుచేసుకున్నారు. బీఆర్ఎస్ తరపున మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. ఎమ్మెల్యే విజయుడు అంత్యక్రియల్లో పాల్గొని పాడెమోశారు.

అంత్యక్రియల్లో పాడెమోస్తున్న ఎమ్మెల్యే

బాధితుడికి పరామర్శ

నారాయణరెడ్డిని పరామర్శిస్తున్న చిన్నారెడ్డి

కొని గ్రామానికి వచ్చాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి శుక్రవారం గ్రామానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని, త్వరలో కొలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెంటన్నయాదవ్, సింగిల్‌విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ భా ర్గవి, నాయకులు సత్యా రెడ్డి ఉన్నారు.

పెద్దమందడి, మే 31 : మండలంలోని దొడగుంటపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు విట్టె నారాయణరెడ్డికి కాలు విరిగి దవాఖానలో చికిత్స చేయించు

జీవ వైవిధ్యాన్ని కాపాడాలి

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాములపై విద్యార్థులకు వివరిస్తున్న కృష్ణసాగర్

గోపాల్‌పేట, మే 31 : ప్రకృతిలో జీవించే ప్రతి ప్రాణిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తద్వారా జీవవైవిధ్యాన్ని కాపాడగలుగుతామని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలంలోని బుద్ధారం విశ్వవాణి గ్రామాభివృద్ధి సంఘం భవనంలో సంఘ సహకారంతో 13రోజులుగా జనవిజ్ఞాన వేదిక వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైన్స్ సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నారు. సమ్మర్ క్యాంపులో భాగంగా శుక్రవారం పోలీస్ శాఖలో పనిచేస్తున్న హోం గార్డ్, సామాజిక కార్యకర్త (స్నేక్ సొసైటీ అధ్యక్షుడు) చీర్ల కృష్ణ సాగర్ విద్యార్థులకు విషసర్పాలు, విషరహిత సర్పాలపై పాములను ప్రత్యక్షంగా చూపిస్తూ అవగాహన కల్పించారు. మొక్కలు నాటి సంరక్షించాని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం లో జేవీకే రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేందర్, వి శ్వవాణి గ్రామాభివృద్ధి సంఘం అధ్యక్షుడు నాగేంద్రం, ప్రధాన కార్యదర్శి సూర్యానాయక్, సంఘం సమన్వయకర్త, ఉపాధ్యాయులు శేఖర్‌గౌడ్, స్నేక్ సొసైటీ సభ్యులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

క్రీడాకారులతో అదనపు కలెక్టర్

గద్వాల, మే 31 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి గద్వాల ఖ్యాతిని దేశవ్యాప్తంగా ఇనుమడింప జే యాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. గద్వాల ఇండోర్ మైదానంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నెలరోజులపాటు నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ ముగింపు కార్యక్రమానికి శుక్రవారం ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలతో శారీరకంగా దృఢంగా ఉండవచ్చని , జిల్లాలో ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో 10 శిక్షణ శిబిరాల ద్వారా 650 మంది క్రీడాకారులకు వివిధ క్రీడల్లో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కబడ్డీ, ఫుట్‌బా ల్, అథ్లెటిక్స్‌లో పలువురు జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించారని వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్‌వో ఆనంద్, ఉపాధ్యాయులు జితేందర్, కృష్ణయ్య, నరసింహారాజు, శ్రీహరి, విజయ్, సతీష్, రజనీకాంత్, సతీశ్, పాల్గొన్నారు.

ఆశవర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి

గద్వాల అర్బన్, మే 31 : ఆశవర్కర్లకు పరీక్ష నిర్వహించాలని తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకొని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆశవర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మ, కార్యదర్శి సునీత, సభ్యులు డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లోని ఏవో వీరభద్రప్ప, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారిణి శశికళకు శుక్రవారం వినతిపత్రాలు అందజేశారు .కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327724-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినతితో క్షుణ్ణంగా వివాంచు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిముతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూసుకోవాలి

- జోగుళాంబ కలెక్టర్ సంతోశ్

గద్వాలలో సీడ్స్ దుకాణంలో ఎరువులు, స్టాక్ వివరాలు పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోశ్

ఆత్మకూర్‌లో మన గ్రోమోర్‌లో తనిఖీలు చేస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

గద్వాల, మే 31 : రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు కొరత లేకుండా డీలర్లు నిల్వ చేసుకోవాలని కలెక్టర్ సంతోష్ అధికారులు, డీలర్లను ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయసహకార సంఘం కార్యాలయంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏఈవోల నుంచి అనుమతి పొందిన రైతులకు నిబంధనల ప్రకారం ఏ మేరకు విత్తనాలు ఎరువులు సబ్సిడీకి విక్రయిస్తారని అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ డీలర్ల వద్ద రైతులు అధిక ధరలకు కొనుగోలు చేసే పరిస్థితి రాకుండా చూడాలన్నారు. గద్వాల పీఏసీఎస్ కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి స్పందిస్తూ తెలంగాణ సీడ్స్, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్, హాకా ద్వారా కావాల్సిన విత్తనాలు, ఎరువులు తెప్పిస్తున్నట్లు చెప్పారు. మరో 15రోజుల్లో రైతుల నుంచి ఎక్కువగా ప్యాడీ విత్తనాల డిమాండ్ ఉంటుందని అందుకు అనుగుణంగా స్టాక్ తెప్పిస్తామని తెలిపారు. స్టాక్ ఇన్‌వాయిస్ రిజిస్టర్లు, రైతులకు ఇచ్చే బిల్లులను, దుకాణం లైసెన్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. నకిలీ విత్తనాల కారణంగా రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపైనే కాకుండా డీలర్లపై ఉందని కలెక్టర్ చెప్పారు. రైతులకు నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులు విక్రయిస్తే డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ వెంట డీఏవో గోవింద్‌నాయక్, సహాయ సంచాలకుడు సంగీత లక్ష్మి పాల్గొన్నారు.

కృతిమ కొరత సృష్టిస్తే చర్యలు : కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ఆత్మకూరు, మే 31: వానకాలం పంటల సాగుకు సంబంధించి జిల్లాలో విత్తనాల కృతిమ కొరత, లూజ్ సేల్, పల్లెల్లో ప్రైవేట్ వ్యక్తుల అమ్మకాలపై నిఘా పెంచాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. ఆత్మకూరు పట్టణంలోని మన‌గ్రోమర్, జైకిసాన్ రైతు కేంద్రం, ఫర్టిలైజర్ దుకాణాల

ను శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ యా విత్తన కేంద్రాల్లోని పలు రకాల విత్తనాలను పరిశీలించారు. పేర్లు, గడువు తేదీలు, రకాలు తదితర వాటిపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నమోదు, విత్తనాల నిల్వలను తనిఖీ చేశారు. దుకాణాల్లో రోజూవారీ అమ్మకాల నివేదిక అందజేయడంతో పాటు రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండేలా నిత్యం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. డీలర్లు ఎలాంటి మోసాలకు పాల్పడినా చర్యలు తీసుకుంటామన్నారు. వానకాలం సాగుకు అవసరమైన నాణ్యమైన పత్తి, వరివిత్తనాలు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి డీలర్ల వద్ద అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, ఏడీఏ దామోదర్, తాసీల్దార్ రాజు, ఎంఈవో భాస్కర్‌సింగ్, ఎంపీవో నర్సింగ్‌రావు, ఎంపీడీవో సుజాత పాల్గొన్నారు.

విత్తనాలు, ఎరువులపై ఆందోళ న వద్దు

కొత్తకోట, మే 31: వానకాలం సాగుకు అవసరమైన పత్తి, వరి విత్తనాలు నాణ్యమైనవి డీలర్ల వద్ద అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు.శుక్రవారం కొత్త కోట పట్టణ కేంద్రంలోని మన గ్రోమోర్ షాపును కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా షాపుల్లో విత్తనాలు, ఎరువుల నిల్వలు, విక్రయించిన వాటి రికార్డులను పరిశీలించారు. జిల్లాకు 14,350 పత్తి విత్తనాల ప్యాకెట్స్ వచ్చాయని, అందులో నేటికి కేవలం 2,512 ప్యాకెట్స్ మాత్రమే అమ్ముడు పోయాయన్నారు.

రైతులు మోసపోవద్దు..

విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు మోసపోవద్దని కలెక్టర్ అన్నారు. విత్తనాల విషయంలో రైతులను మోసం చేసే ఘటనలు చోటు చేసుకోకుండా మండలాల వారీగా తనిఖీలు చేసేందుకు వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులతో బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

వంద శాతం విద్యార్థుల సంఖ్య నమోదు చేయాలి

వనపర్తి, మే 31: బడీడు పిల్లలు బయట లేకుండా పాఠశాలలో చేర్పించాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లో బడిబాట కార్యక్రమం సన్నద్ధతపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం జూన్ 3 నుంచి 19 వరకు నిర్వహిస్తూ పిల్లలను పాఠశాలలో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా అధికారు లు, మహిళా సమాఖ్య అధ్యక్షులు, ఎంఈవోలు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

ఉద్యోగులు అంకిత భావంతో సేవలందించాలి

వనపర్తి, మే 31: ప్రభుత్వ ఉద్యోగులు అంకిత భావంతో సేవ చేస్తే ప్రజలు ఎన్నటికీ వారిని మరిచిపోరని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఈ సెక్షన్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న తాసీల్దార్ ముత్యాలు ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఏర్పాటు చేయగా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం తాసీల్దార్ ముత్యాలును జిల్లా యంత్రాంగంతో కలిసి ఘనంగా సన్మానించారు.

లూజ్ విత్తనాలు కొనొద్దు

- సీడ్స్ దుకాణాలపై జిల్లా టాస్క్‌ఫోర్స్ దాడులు
- నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

మల్దకల్‌లో మన గ్రోమోర్ సెంటర్‌లో తనిఖీ చేస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

మల్దకల్, మే 31 : లైసెన్స్ లేని దుకాణాల్లో రైతులు సీడ్స్ విత్తనాలు కొనవద్దని, అలాగే లూజ్ విత్తనాలను కూడా షాప్ వాళ్లు విక్రయించొద్దని జిల్లా వ్యవసాయశాఖ టెక్నికల్ అధికారి జనార్ధన్ అన్నారు. మండల కేంద్రంలోని సీడ్స్ దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలుసీడ్స్ దుకాణాల్లో విత్తనాలు, వాటివివరాలు, ఎక్కడినుంచి వచ్చాయి, స్టాక్ ఎంత, అలాగే రైతులకు విక్రయించినట్లయితే వాటి రసీదులు, పలురికార్డులను పరిశీలించారు. అందుకని రైతులు కొనే ముందు వాటిని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో ఏవో రాజశేఖర్, ఏఎస్సై వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఈవో న్నారు.

నకిలీవిత్తనాలు విక్రయించొద్దు

అయిజ, మే 31 : వానాకాలం సాగు సమీపిస్తున్న వేళ నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని, నకిలీ విత్తనాలు రైతులకు అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అలంపూర్ టాస్క్‌ఫోర్స్ టీంసభ్యుడు నాగేశ్వర్‌రావు డీలర్లను హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని పలు విత్తన దుకాణాలను ఏవో శంకర్‌లాల్‌తో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ.. వానాకాలంలో ప్రధానంగా పత్తిసాగు చేసేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఈ క్రమంలో విత్తన ఎంపికలో రైతులు అప్రమత్తంగా ఉండి బ్రాండెడ్ కం పెనీల విత్తనాలను ఎంపిక చేసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన విత్తనాలకు ఒర్జినల్ రసీదులను తప్పనిసరిగా పొం దాలన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ అమర్‌నాథ్, పోలీసులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మనగ్రోమోర్‌కు నోటీసులు

వడ్డేపల్లి, మే 31 : మనగ్రోమోర్ షా ప్‌లో పత్తిరకం 7067 విత్తనాలు నిల్వ ఉం చుకొని రైతులకు లేదనడంతో వారికి నోటీసులు అందజేశామని ఏవో రాధ తెలిపా రు. శాంతినగర్‌లో శుక్రవారం ఏవో రాధ విత్తనడీలర్లతో సమావేశం నిర్వహించి ఆ మె మాట్లాడారు. ఈ నెల 25వతేదీన శాం తినగర్‌లోని మనగ్రోమోర్ దుకాణం వారు పత్తిరకం 7067 విత్తనాలు నిల్వ ఉంచుకొ ని రైతులకు లేవని చెప్పి నందుకు నోటీసు లు అందజేశామన్నారు. కావున డీలర్లు అ న్నిరకాల విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే వి క్రయించాలని, స్టాక్‌బోర్డు, ధరలపట్టికను, స్టాక్‌రిజిస్టర్‌లో అన్ని వివరాలు నమోదు చే యాలని సూచించారు.

అధికధరలకు విత్తనాలు విక్రయించొద్దు

- కలెక్టర్‌తో రైతుల విన్నపం

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

వడ్డేపల్లి, మే 31 : సీడ్ ఆర్గనైజర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ లేని కొర తను సృష్టించి విత్తనాలను రైతులకు అధిక ధరలకు అమ్మేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని రైతులు జోగుళాంబ కలెక్టర్ సంతోష్‌కు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం రైతుసంఘ నాయకులు నాగరాజు రైతులతో కలిసివెళ్లి సమస్యలను వివరించారు. కార్యక్రమంలో దేవేంద్ర, పచ్చర్ల కుమార్, దొడ్డప్ప, మైనర్‌బాబు పాల్గొన్నారు.

మద్యంమత్తులో ఇరువర్గాల దాడులు

అయిజ, మే 31 :మద్యంమత్తులో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకుని గాయాలైన ఘటన మున్సిపాలిటీ పరిధిలోని తుపత్రాలలో చోటు చేసుకున్నది. ఎస్సై విజయ్ భాస్కర్ కథనం మేరకు.. మున్సిపాలిటీ పరిధిలోని తుపత్రాలలో బుధవారం రాత్రి మహేశ్‌గౌడ్, కుమ్మరి ఉరుకుందులు మద్యం మత్తులో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ విషయమై బంధువులకు తెలుపగా ఇరువర్గాలు వచ్చి దాడులకుదిగారు. దీంతో ఇరువర్గాల వారికి గాయాలయ్యా యి. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని ఇరువర్గాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కౌన్సిలింగ్ నిర్వహించారు. శుక్రవారం ఇరువర్గాలు ఫిర్యాదు చేయడంతో 10మందిపై కేసు నమోదు చేశామన్నారు.

పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

ధరూర్, మే 31 : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి వారు విలువలతో కూడిన విద్యఅభ్యసించే అవకాశం కల్పించాలని జీ హెచ్ఎం ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి గానూ మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభించినట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందజేస్తారని, అలాగే మెరుగైన విద్యాబోధన ఉంటుందని తెలిపారు.

ఏఆర్ ఎస్సై కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత

ఏఆర్ కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కును అందజేస్తున్న ఎస్పీ రితిరాజ్

గద్వాల అర్బన్,మే 31 : జిల్లా కేంద్రంలోని సాయుధ దళ పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వరిస్తూ ఈ ఏడాది జనవరిలో అనారోగ్యంతో ఏఆర్ ఎస్సై సురేశ్ బాబు మృతిచెందిన విషయం విధితమే. బాధిత కుటుంబానికి భద్రతా ఎక్స్‌గ్రేషియా రూ.8లక్షల చెక్కుమంజూరు కాగా శుక్రవారం జిల్లాకేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రితిరాజ్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెన్షన్, ఇతర ప్రయోజనాలను త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకుంటామని వారి కుటుంబ సభ్యులకు అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో సూపరింటెండెం ట్ నాగేంద్ర, అధికారులు ఉన్నారు.

పోక్సోకేసు బాధితురాలికి రూ.10వేలు అందజేత

జిల్లాలో పోక్సో, అత్యాచార బాధితులకు వైద్య, న్యాయ, సైకలాజికల్ సపోర్ట్ వంటి సేవలు ఒకేగొడుగు కింద అందజేస్తున్నదని, అలాగే పోలీస్‌శాఖలోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తూ భరోసా కేంద్రం బాధితులకు ఆర్థికంగా ఎదిగేందుకు సహాయ సహకారాలు అందజేస్తున్న దని ఎస్పీ రితిరాజ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో పోక్సో కేసు బాధితురాలికి కుట్టు మిషన్ నే ర్చుకోవడానికి తక్షణ భరోసా సహాయనిధి ంద రూ.10వేల ఆర్థిక సాయాన్ని శుక్రవారం అందజేశారు. బాధిత మహిళలు భరోసా కేంద్రం అందజేస్తున్న ఆర్థికసాయాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

దర్గాకు పోటెత్తిన భక్తులు

చిన్న కిస్తీల వద్ద చిన్నారులు

అలంపూర్,మే 31 : అలంపూర్ పట్టణంలో రెండు రోజులుగా కొనసాగుతున్న షాఅలీ ఫహిల్వాన్ ఉర్సు ఉత్సవాల్లో భక్తులు దర్గాను దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. మొదటిరోజు గంధోత్సవం పేరుతో గందంను తాసీల్దార్ కార్యాలయం నుంచి హసీల్ దర్గాకు చేర్చారు. దర్గాను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించా రు.

ఆలయంలో వెండికవచం చోరీ

అయిజ, మే 31 : పట్టణంలోని దుర్గానగర్‌లో వెలసిన వరాహంజనేయస్వామి ఆలయంలో స్వామివారి విగ్రహానికి అమర్చిన వెండికవచం చోరీకి గురైన ఘటన చోటు చేసుకున్నది. కాలనీవాసుల కథనం మేరకు .. గురువారం అర్చకులు ఆలయానికి తాళం వేసి ఇంటికి వెళ్లారు. రాత్రి ఆలయం తాళాలు ధ్వం సం చేసి విగ్రహానికి అమర్చిన వెండి కవచాన్ని అపహరించుకుని వెళ్లారు. ఈ విషయమై శుక్రవారం ఎ స్సై విజయ్‌భాస్కర్‌కు ఫిర్యాదు చేయగా, డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీం బృందంతో ఆలయాన్ని పరిశీలించారు. ఆలయ కమిటీ సభ్యుల ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

పొగాకు ఉత్పత్తులు ప్రాణానికి హానికరం

- ఘనంగా పొగాకు వ్యతిరేక దినోత్సవం

గద్వాలటౌన్, మే 31 : పొగాకు ఉత్పత్తులు ప్రాణానికి హానికరమని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శశికళ పేర్కొన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో అవగాహన ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. అంతకుముందు బస్టాండవాఖాన నుంచి ర్యాలీని ఆ మె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొగాకు దూరంగా ఉండాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు బానిసలై చిన్నవయస్సులోనే జీవితాన్ని చాలించడం బాధకరంగా ఉందన్నారు. యువత చైతన్యవంతులై నప్పుడే సమస్యను పరిష్కరించగలమన్నారు. కార్యక్రమంలో డి ప్యూటీ డీఎంహెచ్‌వో సిద్ధప్ప, డాక్టర్లు, అధికారులు రాజు, రామకృష్ణ, మక్సూద్, శ్యాంసుందర్, వెంకటేశ్, వరలక్ష్మి, లక్ష్మి, పార్వతమ్మ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

గోపాల్‌పేట, మే 31 : ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్యసిబ్బంది, ఆశలు, గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు. పొగాకు తినడం, బీడీలు, సిగరేట్లు కాల్చడం వల్ల కలిగే నష్టాల గురించి వైద్యసిబ్బంది గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ కుమారి, డాక్టర్ క్లెవిన్‌మార్క్, డాక్టర్ శివలీల, సీహెచ్‌వో సిద్ధిగౌడ్, సూపర్ వైజర్లు సుచిత్ర, కౌసల్య పాల్గొన్నారు.

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, మే 31 : పెబ్బేరులో శుక్రవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక పీహెచ్‌సీలో ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. పొగాకును తినడంవల్ల జరిగే అనర్థాలను వైద్యులు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ వినీలా, హెల్త్ సూపర్‌వైజర్ సూర్యానారాయణ, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, ఏఎన్ఎంలు వెంకటమ్మ, వెంకటనరసమ్మలతో పాటు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గద్వాలలో పొగాకు నియంత్రణ ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యాధికారులు

మదనాపురంలో..

మదనాపురం, మే 31 : పొగాకు వాడకం మానేస్తే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పీహెచ్‌సీ డాక్టర్ భవానిరెడ్డి అన్నారు. శుక్రవారం పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలోని పీహెచ్‌సీ సెంటర్‌లో ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ పొగాకు వాడకంతో కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య సూపర్ వైజర్ ప్రమీల, డీఈవో విజయ్, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పొగాకు రహిత సమాజాన్ని నిర్మిద్దాం

కొత్తకోట, మే 31 : పొగాకు రహిత సమాజాన్ని నిర్మిద్దామని వైద్యాధికారిణి హసియనా పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. పొగాకు వాడటంతో క్యాన్సర్‌తోపాటు ఊపిరితిత్తులు పాడవుతాయని అందుకని పొగాకును నిషేధించాలన్నారు. ప్రజలకు పొగాకు వాడటం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ నందకిశోర్, బీటి రాణి పాల్గొన్నారు.

మట్టి తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

వడ్డేపల్లి, మే 31 : అనుమతులు లేకుండా జూలేకల్ శివారులో మన్ను తరలిస్తున్న టిప్పర్‌ను తాసీల్దార్ శ్రీనివాస్ జోషి, ఎస్సై సంతోష్‌లు శుక్రవారం పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. అలాగే అటువైపుగా ఖాళీగా వెళుతున్న టిప్పర్‌లను ఆపి హెచ్చరించారు. పట్టుకున్న టిప్పర్ అనుమతులు చూపించాలని కోరామని, విషయాన్ని జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారులకు సమాచారం ఇస్తామని తాసీల్దార్ జోషి చెప్పారు.

మహిళ లతో అసభ్యకరంగా ప్రవర్తిస్తే చర్యలు

గద్వాల అర్బన్, మే 31 : మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని షీటీం సభ్యులు హెచ్చరించారు. జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు ఎస్సీ రితిరాజ్ ఆదేశాల మేరకు..మహిళలను వేధిస్తే విధించే శిక్షలపై అవగాహన కల్పించారు. మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించినా వారి ఫొటోలు మార్పింగ్ చేసి బ్లాక్ మెయిల్ చేసినా, వేధింపులకు గురి చేసినా తగు చ ర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలను వే ధించే వారి వివరాలను పోలీసులకు తె